

శతకాలు
భక్తి,జ్ఞాన,నీతి
భీమేశ శతకం


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050016495

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

భీమేశ శతకము

దేవరకొండ అనంతరాయ

విరచితము

శ్రీకాకుళం.

1000 ప్రతులు.

యస్. ఆర్. కె. పి. వర్క్సు,
శ్రీకాకుళం.

1939

 వెల రు 0—4—0

ఓం

త్రోలిపలుకు

ఈ భీమేశ శతకము నాయంతేవాసులలో నొకం డగు దేవరకొండ యనంతరాయాఖ్యునిచేఁ గందపద్యములలో హృద్యముగా రచింపఁబడినది. ఇది యీతని ప్రథమప్రయత్నమగుటంజేసి యందందు లోపములుండ నోపు. దీనిని సాధ్యమగునంతవఱకు సంస్కరించి నాఁడను. "ప్రమాదో ధీమతామపి" యను నార్యోక్తి కలదు. కావుననీశతకమున నింకను నెరసు లున్నచో ధీమంతులు మన్నించి, యిందలి సారమును గ్రహించి యిక్కవి నెల్లవిధములఁ బ్రోత్సహింతురు గాక! భక్తిరసమును సరళ భావములును, శబ్దాలంకారములును, శోభిల్లునటుల నీశతకమును రచించిన యిబ్బాలకవి నబ్బాలచంద్రమౌళి సకల శుభముల నొసంగి సాఁకుఁగాత!

కం॥ స్మరహరుపై శతకము బుధ
వరపరమాదరమునకును బాత్రముగా ని
ర్దర నొనరిచి నెగడిన దే
వరకొండ యనంతరావు వర్ధిలుగాత!

ఇట్లు. బొమ్మిడాల ఆదివేఙ్కట నరసింగరావు.
భూగోళశాస్త్రజ్ఞుఁడు, బి. ఎ. బి. ఇ. డి. యచ్ ఎం.డి.
పురపాలక సంఘోన్నత పాఠశాల, శ్రీకాకుళం.
శ్రీకాకుళం. శాలి. శ. ౬ – ౮ – ౧౮౬౧ క్రీశ.
తే 12–5–1939 దీ

పీఠిక.


శ్రీ భీమేశు ప్రేరణమున నీశతకమును వ్రాయ మొదలిడి తత్కరుణా కటాక్షమున నెట్లో ముగించితిని. ఎక్కుడు భాషాజ్ఞానము, గ్రంథపరిచయము, లేనివాఁడ నగుట నిందనేక లోపములుండనోపు. సరసులగు విద్వజ్జనంబులిందలి నెరసులఁ బాటింపక బాలుఁడనగునన్నుఁ బ్రోత్సహింప మిక్కిలి ప్రార్థించుచున్నాఁడను.

దీనిసవరింపవేడ నట్లోసర్చి, నాపలుకులకలరి 'తొలి పలుకు' ను వ్రాసియిచ్చిన మస్గురుపర్యులగు శ్రీ బొమ్మిడాల ఆదివేంకటనరసింగరావు నాయఁడు బి. ఎ. బి. ఇ. డి. హెచ్. యమ్. డి గారికిని, పద్యములల్లుతరి నన్ను నిచ్చలుఁ బ్రోత్సహించుచుండిన మద్గురుతుల్యులగు గయినేడి నరసింగరావు నాయఁడు గారికిని, నాకృతజ్ఞతాభివందనములు. మఱియు దీనినచ్చొత్తించు సందర్భమున ద్రవ్యాది సహాయముల నొసర్చిన శ్రీ కిల్లాన రామన్నాయఁడు (ప్రొప్రయిటరు యస్. ఆర్. కె పి. వర్క్సు) గారికిని, తదితర భక్తాగ్రేసరులగు మన్మిత్ర మండలికి. నే నెంతయుఁ గృతజ్ఞుఁడను. వారికి భీమేశుఁడెల్లవేళల సమస్తైశ్వర్యేప్సిత సిద్ధులఁ బ్రసాదింపఁ బ్రార్థించుచున్నాను.

ఇట్లు విధేయుఁడు,

దేవరకొండ అనంతరావు

శ్రీకాకుళం.



ఓం.

భీ మే శ శ త క ము

కం॥ శ్రీకర! యోసద్భక్త వ
శీకర! రిపుభీకర! సురశేఖర! హర! మో
క్షాకర! రజనీకరధర!
శ్రీకంఠా! తలంతు శ్రీభీమేశా. 1

కం॥ అందములగు కందములను
మందార సుమంబులేరి, మాలగ నత్యా
నందంబునఁ గూర్చితినో
యిందుధరా! దీనిఁదాల్చుమిక భీమేశా. 2

కం॥ దోసఁగులనేకములిందుం
బొసఁగిన భవదీయనామమున్ప్రొగడుటచే
వెసనూహింపరుగద బుధు
లిసుమంతయుఁ గూడదీనినిల భీమేశా. 3

కం॥ భక్తులఁగాచెదవంచు
న్యక్తి విహీనులనుఁగాచు శక్తుఁడవని స
ద్భక్తిని నినుఁగొలిచెదనిఁక
ముక్తిని దయసేయుమో ప్రభూ భీమేశా. 4

కం॥ ఈశా ! గౌరీశా ! వి
శ్వేశా ! రిపునాశ ! సోమహేశా ! పోషా !
యాశా పాశవినాశా !
నాశరహిత ! దయనుఁగనుమునను భీమేశా. 5

కం॥ బసవన్న నెక్కుదంచుం
దిసమొలవాఁడంచు నిన్నుఁ దిట్టెదువాఁడీ
వసుధనఁ గసవుఁ మెసవెడు
పసరముతో సాటియౌను ప్రభు ! భీమేశా. 6

కం॥ ధరణిరథము, దాసీకి దిన
కర, శశి చక్రములు, మిన్కుగమితురంగంబు,
లరణీధరమే ధనువును,
హరి నీశర, మజుఁడుసూతుఁడట భీమేశా. 7

కం॥ హర ! శశిధర ! హరిశర ! భూ
ధరధర ! గౌరీవర ! వరదా ! పరమేశా !
సురవర ! స్మరహర ! సుగుణా
కర ! గంగాధర ! గురు శుభకర ! భీమేశా 8

కం॥ శివ! మాధవ ! సరసీరుహ
భవ ! యననొక్కటియుకాదె ? భవభయనాశా
భువనావళిపోషా ! త్రిపు
రవినాశా ! యీశ! మోహరా! భీమేశా. 9

కం॥ నందీశుఁడు, భృంగీశుఁడు
బృందారకు, లజుఁడు, హరియు, ఋషివరులిలనీ
సుందరపద పద్మంబుల
నందము గాఁగొల్వఁ జెలఁగుహర! భీమేశా. 10

కం॥ ఒక్కఁడఁవటఁ, రక్కసులనుఁ
జెక్కుదువఁట; భక్తతతికిఁ జిక్కుదువఁట, నీ
దిక్కునుఁ గోరినవారికి
దక్కుదువఁట, నిక్కమేకదా భీమేశా. 11

కం॥ మృత్యుంజయ ! జితదానవ !
నిత్యుండవు నీవయనుచు నిర్మలమతినో
సత్యస్వరూప ! తలతును
నిత్యంబును నిన్ను మదిని, నే భీమేశా. 12

కం॥ ఒకభక్తుఁడు నీకై తన
సుకుమార కుమారుఁజంపె,జోద్యమకదె! వే
ల్పొకఁడాలిని నీకొసఁగడె
యకలంకా! యోయుమాంక!హర!భీమేశా. 13

కం॥ విలు, కాంచనమేకద ? భూ
వలఁగూర్పఁగ విశ్వకర్మ సన్నిధిలేఁడే ?
యిలఁబాపఁగలఁడాల్చఁగఁ
గలరూపును వేగఁదెల్పఁ గదె ? భీమేశా. 14

కం॥ ఎందునుఁగలవని జనులను
చుందురుగద, నీదుజాడఁ జూచితిగానీ
సుందరరూపముఁ గనలే
దిందుధరా ! కతముఁదెల్పవే ? భీమేశా. 15

కం॥ శంకర ! యందునో ? భక్త వ
శంకర ! యనిపిలుతునో ? హర! శశిధర! గౌరీ
శంకర ! మృత్యుభయంకర !
యోంకారాకార ! యందునో? భీమేశా. 16

కం॥ పిలచినఁ బలుకవదేమొకో ?
యలుకానాపై ననర్హుఁడన ? ధూర్తుఁడనా ?
కలుషాత్ముఁడనా ? జగతి చ
పలమతినా ? దెల్పి కావవా భీమేశా. 17

కం॥ జయమున్బొందిన నాప్రితి
భ, యటంచుందలతులేని పట్టునసీదా
దయలేదందును జడుఁడను
దయతో మన్నించికావు ధర భీమేశా. 18

కం॥ పాపాత్ముఁడ నేనైనం
దాపసమందార ! నన్ను దయఁజూడకిటుల్
కోపింపనగున ? తగునా ?
నీపుత్త్రుఁడఁగానటయ్య నే భీమేశా. 19

కం॥ పలికెడిది నీదునామము
పలికించెడివాఁడవీవు పలుకఁగ పావం
బులు దొలఁగునంట హర ! నీ
పలుకులు సుధలొలుకునఁటయభవ!భీమేశా 20

కం॥ ఒక్కటినే దలఁచిన నీ
వొక్కటిఁజేయంగఁబోదువుచితమ ? నీకో
ముక్కంటీ ! తెలుపుమయా ?
నిక్కముగను వేఁడికొంటినిను భీమేశా. 21

కం॥ ఒకనిముసంబానందం
బొకనిముసము దుఃఖపూచుచుండునిలను గా
దొకొ ? నీమాయనుఁ గనసా
నొకొ ? భువినాబోఁటి వానికో భీమేశా. 22

కం॥ మహామాహారాశి ననుం
దోఁియఁగలెన్నంచు నీకుఁ దోచెనె? యికనేఁ
జేయునదెయ్యది ? యెందుం
బోయెద, వెరకెద్ది? యోప్రభూ! భీమేశా 23

క॥ నీపరమభక్తులకు భువి
నాపదలేరావు, గాదియటువచ్చినచో
నో పశుపతి ! భక్తి నిఁగన
నీపన్నాగమఁటయెంతు నే భీమేశా. 24

క॥ వినలేదో శా ? నామొఱలను
వినియును రక్షింపకుండ విడిచితివో శో
మన సెట్టులొప్పె ? యిటుఁజే
యను నీకో దీనబంధు ! యజ ! భీమేశా. 25

క॥ విశ్వేశ ! విశ్వకర్మా !
విశ్వంబర ! విశ్వనాథ ! విశ్వవ్యాపీ !
విశ్వవినాశా ! యీశా !
విశ్వకరా ! కరుణఁబ్రోవవే భీమేశా. 26

క॥ నీభక్తుల సహవాసము,
నీభజనము, నీదుభక్తి, నీసేవయు, నా
కీభువి దయసేయఁగదే
యో భవనాశా ! యుమేశ ! యో భీమేశా 27

కం॥ కాలుని భటులకుఁజిక్కెడు
కాలంబున నిన్నుఁదల్పఁగలనో లేనో
కాలాంతక ! కాన సిపుడె
నీలీలలఁబొగడుచుందు నే భీమేశా. 28

కం॥ సుగుణుల కాపదలిడుదువు
సుగుణరహితులన్నఁ గరుణఁ జూతువుధర్మం
బగునొకొ ? నీకిది శివ ! యో
జగతీవర ! భక్తపర ! యజా ! భీమేశా, 29

కం॥ ఎట్టులుకాలముఁ గడుపు ద
దెట్టులు సంసారవార్ధినీదుదు నినుఁ జూ
పట్టెడు మంత్రంబెట్టిది ?
గట్టిగనినుఁగొల్చుఁదెల్పఁగదె ? భీమేశా. 30

కం॥ ఎవ్వాఁడు లోకపాలకుఁ
డెవ్వాఁడీశ్వరుఁడు, నభవుఁడెవ్వాఁడు శర్వుం
డెవ్వాఁడు, భవ్యచరితుం
డెవ్వండౌ ? నీవయేకదే భీమేశా. 31

కం॥ జడమతి, నిడుమలఁ దడబడి
కడుపడి, సెడి, నీయడుగులకడఁ, బడ నీవీ
యెడఁజేనిడ, నోమృడ ! యే
యెడకేగుదు మగుడఁ ? దెల్పుమిక భీమేశా 32

కం॥ కనికరపుంగనివేయగు
దని, కరములమోడ్చివేఁడ నారసి మొఱలన్
విని, కరముగాచెదవు, విబు
ధనికరము, నినుఁబొగడుఁగదా భీమేశా. 33

కం॥ పరమ మ నీశ్వరులెవ్వని
చరణంబులఁగొలుచుచుందురి సతతముభక్తిన్
పరమేశ్వరుఁడెవ్వండగు
కరుణాభూనీవయూహచుగా భీమేశా. 34

కం॥ కలియుగమున నీనామముఁ
దలచినమోక్షంబునిచ్చి తనుపుదు, హాలా
హాలధర ! గౌరీవర ! యో
కలుషవిదూరా! హర! శుభకర ! భీమేశా 35

కం॥ ఎవఁడీభవసాగరమును
శివనామంబనెడి నావచే దరిఁజేరన్
భువినాశించునొ వాఁడే
భవనాశా ! పొందుముక్తి వరభీమేశా. 36

కం॥ శివ! శివ! యని మదిఁదలచిన
భవబంధములెల్లవేగఁ బాయునుగాదే
భవనాశా ! రమా యీశా !
ధవళేశా ! దాసపోష ! ధర భీమేశా. 37

కం॥ ధన, పుత్ర, మిత్ర, బంధులఁ
గని, నిత్యమిదేయటంచుఁ గాసంత నినుం
గనలేక, పాపకూపము
ననుఁబడి, పరిజమ్రగ్గఁ గూడునాభీమేశా. 38

కం॥ అంతకునడచితివని, యా
ద్యంతములిల లేనివాఁడవని, నిచ్చలు నే
నెంతయు వేడంగ, దయ ర
వంతైననుఁ జూపవేమయా ? భీమేశా. 39

క॥ చదువులు వేయిలఁ జదివిన
మదనహరా ! యెందుఁబనికిమాలిన వేయాఁ
గదనిను దెలిసికొననియా
చదువులు వృధకావె? యోయచల! భీమేశా 40

క॥ శిరమునఁ జంమరుఁ, దురమునఁ
గర మొప్పఁగ విషధరములుఁ, గటిగజచర్మాం
బరమును, గేలఁ దిశూలము
ధరియించిన నిన్నుఁదలతు ధరభీమేశా. 41

క॥ పంచాక్షరి జపియించిన
నంచితముగఁ గాలుని భయమదియెటుకల్గుఁ
పంచశరగర్వ హర ! హర !
పంచానన ! వరద ! భక్తపర ! భీమేశా. 42

క॥ ధనమును నాకిమ్మని యో
ధనదసఖా ! వేడలేదు, ధరమోక్షాపే
క్షను, నీ సుచరణపద్మము
లనవరతముఁ గొల్చుచుంటినయ భీమేశా. 43

కం॥ ఈభువిభస్మముఁ దాల్చిన
నోభవహర ! దోషరాజి యుండునె ? పరమే
శా! భువనపోష ! యీశా !
యోభక్త జనాళితోష ! యోభీమేశా ! 44

కం॥ చీమలు(బ్రాఁకెడు రొదవిను
దీమహిమను నామొఱ, నది యేలను వినవో
కామితజన కల్పద్రుమ !
మామకదురితాలవిత్రిమా ! భీమేశా. 45

కం॥ ధనదుఁడు సఖుఁడై యుండం
గను, యాచనఁ జేయనేలఁ గరుణాశరధీ !
మనమున సందేహము ? మి
త్రునియడుగంగా, సుజనహితుఁడ! భీమేశా 46

కం॥ ధవళము గృహమును భూషలు,
ధవళము నీ జడనుగల సుధాకరుఁడరయన్
ధవళము నీదుశరీరము,
ధవళేశా ! యెన్నుకాంతు ? ధర భీమేశా 47

కం॥ నీవేమాతవు, జనకుఁడ
వీవే నాబంధుజనుఁడ వీవే, సర్వం
బీవే, లోకేశుండవు
గావే, యో దీనరక్షకా భీమేశా. 60

కం॥ హరి హరులననొక్కటియే
ధరమిమ్ముల భేదబుద్ధిఁదలచినవాఁడో
కరుణామయ కాలునికడ
కరుగుట తథ్యంబయానుఁగదె ? భీమేశా 61

కం॥ కరివరదుండాహరికద,
కరివరమును దీర్పవల్వఁగాఁగట్టితివీ
వరయఁగ గజచర్మంబిక
హరిహరులనవేఱదెట్టులగు భీమేశా. 62

కం॥ బలిగీముఁ గాచెనాహరి
యిల, నోహర ! నీవ్రబాణునిలుఁగాచితిగా
తలపగ భేదంబేలను
కలుగును, మీాయిరువురకనుఁగదె భీమేశా 63

కం॥ నరసఖుఁడా శ్రీహరి, దయ
నరునకుఁ బాశుపతమిచ్చినావీవును, మీ
కరయఁగ భేదమదేఁటికి
ధరఁగల్గును శంకర ! వరదా ! భీమేశా 64

కం॥ యాచకుఁడవీవు, హరియును
యాచకుఁడై త్రిపదములను యాచించెఁగదా
యోచనలేఁటికి భేదము
దోఁచదుమీకెందు వొడ్డదొర ! భీమేశా 65

కం॥ పన్నగములు నీభూషలు
పన్నగ తల్పుండు హరియుఁ బాపవినాశా !
యెన్నఁగహరియున్నను హరుఁ
డన్నను భేదంబులేదయా భీమేశా 66

కం॥ మురహరుఁడాతఁడు, నీవో
పురహరుఁడవు సర్వలోకపూజ్యా ! భువిపై
హరియన, హరుఁడన నొకటియ
శరణాగతరక్షణ ! గిరిశా ! భీమేశా 67

క॥ శ్రీగళుఁడవీవు హరియును
శ్రీగలవాఁడెన్న మీకు శివ ! భేదంబే
లాగుంగల్గును ? భవహర !
వాగీశాద్యమరవినుత ! వర భీమేశా 68

క॥ లీలావినోదుఁడవు, హరి
లీలామానుషుఁడు గాదె ? లేశంబును మీ
కాలోచింపఁగ భేదం
బేలాగల్గును మహేశ ! హే భీమేశా 69

క॥ హరిమనికిపట్టు తిరుపతి
గిరి, నీవగుయునికి రజతగిరి, యిర్వురికిన్
గిరులే నెలవులు, భేదం
బరయము మీ కెందు జూడనయ భీమేశా 70

క॥ దుష్టులశిక్షించును హరి
దుష్టులయుక్కడతువీవు దురమున, మీలో
శిష్టచరిత ! యొకటికదే
కష్టహర ! యభీష్టదాయకా ! భీమేశా 71

కం॥ సారంగపుబెంగిలగుట
సారసమును బూజఁజేయఁజాల నిలనునీ
కారయ మద్హృదయమనెడు
సారసమిదె పూజఁగొనుమచల భీమేశా 72

కం॥ గట్టులరాయని ముద్దుల
పట్టినిఁజేపట్టినట్టి పరమేశు, ధరం
బుట్టుటఁగిట్టుట లెఱుఁగని
జెట్టిని, నినుఁదలతు నెపుడు శ్రీభీమేశా 73

కం॥ లింగా ! యాగవిభంగా !
యంగజహర! సాంబశివ! శుభాంగ! మహేశా!
మంగళకర! గంగాధర!
సంగర భీమా ! రమేశశర ! భీమేశా 74

కం॥ దినకర శశి శిఖనేత్రా !
ఘనకలుషలతాలవిత్ర ! కామితగాత్రా !
మునిజననుత చారిత్రా !
యనుపమ ధీనాళిమిత్ర ! హర ! భీమేశా 75

కం॥ ఒకరాజు కళంకుఁడు, వే
రొకఁడిల వేకన్నులాఁడు, రోషింపఁగ నిం
కొకరాజో గ్రహ బాధితుఁ
డిఁకరాజనీవకాదె యిల భీమేశా 76

కం॥ శివుఁడవు సర్వభువన ధవుఁ
డవు కమలభవాది సేవ్యుఁడవు నిటలాక్షుం
డవు శంభుండవు, జితమరుఁ
డవు హరుఁడవు, భక్తపోషుఁడవు భీమేశా 77

కం॥ ఆమార్కండేయుడు నీ
కేమిచ్చెను జమునిఁగూల్చి యిలఁగాచితి, నే
నేమపచారముసేసితిఁ
గామితమందార ! దెల్పఁగదె ? భీమేశా 78

కం॥ చిత్తాశ్వమిచ్ఛవచ్చిన
చిత్తంబుననేగుచుండెఁ జిత్తజహర ! నీ
విత్తఱి నధిరోహింపవె
యుత్తమమార్గంబుఁజూప నో భీమేశా 79

కం॥ రారా ! రాకేందుధరా !
రారా ! రుద్రాక్షహార ! రజితాకారా !
రారా ! రణభీమా ! హర !
రారా ! దుర్గామనోహరా ! భీమేశా   80

కం॥ నతిఁగొనుమా నుతనామా !
యతివరకామా ! సుధామ ! యగణితనామా!
గతినీవే రిపుభీమా !
పతితోద్ధారా ! విరామ ! వరభీమేశా   81

కం॥ నీనామ సుధాపానము
మానను, దిరుగాడుమనుపమానంబగునా
మానససరోవరంబున
మానకనోరాజహంసమా భీమేశా   82

కం॥ తండ్రివిలోకములకు నా
యుండ్రిద్దిండ్రీనికనుచు నోపరమేశా
యుండు జనంబులుగద, నా
తండ్రీ! హర! త్ర్యంబక త్రిపుండ్రధర! భీమేశా 83

కం॥ రుద్రా ! దయాసముద్రా !
సద్రూపా ! దక్షశిక్ష ! సజ్జనపక్షా !
రుద్రాక్షధరా ! హర ! యీ
భద్రచరిత ! కావఁగదవె వర భీమేశా 84

కం॥ ఒంటరివో ? లేరొక్కో యే
రింటఁ, న్నీయున్కిఁజెప్పు మేయదియో, ము
క్కంటీ ! యేమనిపిలచిన
వెంటనె పల్కెదవు దెల్పవే ? భీమేశా 85

కం॥ మానసకాంతారంబేఁ
దానకముఁగఁగ్రోధమాది దారుణమృగముల్
కానఁగనగు, నాదికిరా
తానీవిల వానిదునుము దయ భీమేశా 86

కం॥ కాలాంతకా ! మహేశా !
ఫాలాక్షా ! భక్తవాస ! పాపవినాశా !
లీలామానుష వేషా !
కైలాసావాస ! పోషకా ! భీమేశా 87

కం॥ ఘనతాపస వినుతా ! విష
మును ద్రావితివంట సురలు మునుబ్రార్థింపం
గను, తావకమహిమలు బొగ
డను తరమా ! దీనబంధుఁడా ! భీమేశా 88

కం॥ రావా ! ననుఁగాపాడఁగ
దేవా ! నా మొఱలవినఁగదే, యీశుండా
గావా ! యింతటికఠినమ
బ్రోవా ! శ్రీకంఠ యోపభూ ! భీమేశా 89

కం॥ నీదయచే భవసాగర
మీదఁగఁదగుఁ గొండఁబిండియేఁ జేయనగుం
గాదో శ్రీ నృత్యవినోదా !
యో దీనజనాప్తమిత్ర ! యో భీమేశా 90

కం॥ పుట్టుటఁ గిట్టుటఁ గనియును
జట్టలనెచ్చెలులఁజూచుచునుఁ బొంగుదు నీ
కట్టెయ శాశ్వతమని, న
న్నెట్టులు రక్షించెదవో యిల భీమేశా 91

కం॥ నీలీలలఁగనుఁగొనఁగా
నీలగళా ! నరుఁడఁగాను, నేతిన్నఁడఁగా
నేలీలనేలెదో నను
ఫాలాక్షా ! హర ! సుభక్తవర ! భీమేశా 92

కం॥ శీకరములు సుగుణాళికిఁ
భీకరములు దైత్యతతికి, వీనులవిన మో
హాకరములు, భక్తులకు వ
శీకరములు, నీచరితలు శ్రీ భీమేశా 93

కం॥ శూలివి, గిరిజాసతికను
కూలివి, శశిమౌళి, వసురకుంజరతతి ని
ర్మూలివి, కడుబలశాలివి
పాలితలోకాళి, వరయ ప్రభు ! భీమేశా 94

కం॥ మారవిదారివి ! దైత్య ప్ర
హారివి ! త్రిపురారి ! వురగ హారి ! వలనురా
ధారివి ! కాకోలవిహా
హారివి ! జడధారి ! విలను హర ! భీమేశా 95

కం॥ తోలునుదాల్చితివీవా
కూళజలంధరునినేలఁ గూల్చితి త్రుటిలో
కాలునిగెల్చితివాసిరి
యాళుని దయఁగాచితివయా ! భీమేశా 96

కం॥ మాటికిఁ బిల్వంగఁ బలుక
వేటికి, నాపై నిక్కిప్పుడేటికి, చోటి
ప్పాటికి నీయనిచో, సుర
కోటినిఁగాచినది కల్ల, గురు ! భీమేశా 97

కం॥ రక్షింప, కటాక్షింపను
శిక్షింపను నీవయాట శ్రితమందారా !
దక్ష విపక్షా ! యాప
ద్రక్షా! యీ కృతినిఁగొనుహరా! భీమేశా 98

కం॥ శ్రీవిశ్వకర్మకులజుఁడ
దేవరకొండాన్వయుఁడను ధీమతచరితా !
శ్రీవిశ్వభద్ర గోత్రుఁడఁ
బ్రోవుమనంతాఖ్యునన్ను భువి భీమేశా 99

కం॥ మంగళమిదెఁ గొనుమో శివ
మంగళకర! యో! శుభాంగ! మాధవహిత!నా
మంగళమిదెఁ గైకొనుమో
యంగజహర!భృంగివినుత! హర!భీమేశా. 100

స ం పూ ర్ణ ము.

శ్రీ రామ కృష్ణ ప్రింటింగు వర్క్సు, శ్రీకాకుళం.